రాగం :
తాళం :

రచన :
సంగీతం :
గానం :

# 143. మహాకవి నిర్యాణం

ప॥ నడిచే ఆ కలం ఇపుడు నిద్దుర పోతున్నది
గతి తెలియని అక్షరమొక మౌనంలా వున్నది
పథం లేక పలకలేని
తెలుగువారి కవనవనం శూన్యంలా వున్నది ॥నడిచే॥

చ॥1 ఇంటి పేరు చైతన్యం - తనువంతా లావణ్యం
మాటల్లో రవళించే - సుభగ శబ్ద సౌందర్యం
శోభించిన భాగ్యవని - తరియించిన జాతిదని ॥నడిచే॥

చ॥2 పసితనమొక పద్యంలా - ఎలప్రాయం గేయంలా
సరస్వతీ సమర్చనకు - నివేదనౌ వచనంలా
ప్రవహించిన కవన ధుని - పవళించినదెందుకని ॥నడిచే॥